# సమస్యల 'తోరణం'

- కూర్పు: సుధాకర్ అత్తిలి.

1. ఒక పాచిక (dice) యొక్క తలములపై 1, 2 మరియు 3 అనే అంకెలు, ప్రతి అంకె రెండు తలములపై వ్రాయబడి ఉన్నాయి. ఆ పాచికకు చుట్టూ నలుగురు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిలో ఒకవ్యక్తికి 1 మరియు రెండు సరి సంఖ్యలు కనిపిస్తున్నాయి. రెండవ వ్యక్తికి రెండు సరి సంఖ్యలు మాత్రమే కనిపిస్తున్నాయి. మిగిలిన ఇద్దరికీ మూడు అంకెలూ కనిపించసాగాయి. అయినచో ఆ పాచికకు క్రింద తలముపైనున్న అంకెను చెప్పగలరా?
2. రెండు సంఖ్యలున్నాయి. వాటి అంకగణిత సగటు (average) 44. ఆ సంఖ్యల లబ్ధము (product) 1887 అయినచో, ఆ సంఖ్యలను కనుక్కోండి చూద్దాం!
3. ఐదుగురు స్నేహితులు పేకముక్కలతో ప్రతి వారాంతమూ ఆడుకుంటున్నారు. ఆరు కుర్చీలతో అమర్చిన బల్లచుట్టూ కూర్చుంటూ, ప్రతి వారాంతమూ వారి స్థలములను మార్చుకుంటూ ఉంటారు. అయితే కొంతకాలము తరువాత వారు అన్నిరకముల అమరికనూ ప్రయత్నించినట్లు తెలుసుకున్నారు. అయినచో వారు ఎంతకాలముగా ఆటను ఆడుతూ ఉండి ఉంటారో చెప్పగలరా?
4. $1 + 3 + 5 + \ldots + 999 = ?$
5. పూర్తి పేకముక్కల కట్టనుండి ఒక ముక్కను వెలికి తీసిన, అది సరిసంఖ్య (2, 4, 6, 8 లేదా 10) అయ్యే సంభావ్యత (probability) ఎంత?

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.*

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**

### *'జీవన గణితం' గురించి మీకు తెలుసా?*

- *బేసి సంఖ్యలు 'సరి' సమానముగా మన సంఖ్యాశాస్త్రములో ఇమిడి ఉన్నాయి.*
  - *అలాగే మన జీవితంలో బాధలు కూడా!*
- *రెండు బేసి సంఖ్యలు కలిపితే సరి సంఖ్య వస్తుంది. చిన్న బేసి సంఖ్యకి, పెద్ద సరి సంఖ్య కలిపినా వచ్చేది బేసి సంఖ్యే.*
  - *కష్టాల కలయిక సుఖానికే దారి తీస్తుంది. ఎంత ఎక్కువ ఆనందానికైనా కొంచెం బాధ కలిపితే చివరికి బాధే భూతద్దంలోంచి చూసినట్లు కనిపిస్తుంది.*
- *రెండు బేసి సంఖ్యలను గుణిస్తే ఇంకా పెద్ద బేసి సంఖ్య వస్తుంది. రెండు బేసి సంఖ్యలను భాగిస్తే, బేసి సంఖ్యగాని లేదా భిన్నముగాని వస్తుంది.*
  - *బాధలను ఎప్పుడూ గుణించి జీవితమును నరకప్రాయం చేసుకోవద్దు. బాధలను భాగించాలని చూసి ప్రయోజనం శూన్యం.*